పునరావాస కేంద్రాల్లో పనులు పూర్తి చేయాలి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
- సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిపై అధికారులతో సమీక్ష

గద్వాల, జూన్ 19: నెట్టెంపాడ్ ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా వివిధ రిజర్వాయర్ల పరిధిలో నిర్వాసిత గ్రామాల ప్రజలకు నిర్మించిన పునరావాస కేంద్రాల్లో చేపట్టిన పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిపై ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో నిర్వాసితుల సౌకర్యార్థం నిర్మించే పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, క మ్యూనిటీ భవనాలను నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలన్నారు. నెట్టెంపాడ్ ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ఉన్న రిజర్వాయర్లలో ఉన్న నీటి సామర్థ్యం, ఆయకట్టు వివరాలు, వివిధ ప్యాకేజీ పనుల ప్రస్తుత పరిస్థితి, ఇంకా ఎన్ని ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉంది అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గట్టు ఎత్తిపోతల పథకానికి ఇప్పటివరకు సేకరించిన భూముల ప్రస్తుత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఎస్ ద్వారా జిల్లాలోని ఆయకట్టుకు అనుకున్నంత స్థాయిలో నీటిని వినియోగించుకోవడానికి కారణాలు, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద నిర్మించే రిజర్వాయర్ల ద్వారా ఎంత నీటిని ఆయకట్టుకు అందించేందుకు అవకాశం ఉందనే విషయాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. పీజేపీ ద్వారా వర్షాకాలంలో వరదను ఎంతవరకు ఎత్తిపోతల పథకాలకు వాడుకునేందుకు అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో సాగవుతున్న ఆయకట్టు వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలోని ఆయా ప్రాజెక్టుల భౌగోళిక మ్యాప్‌ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. గుర్రంగడ్డ వద్ద కృష్ణానదిపై నిర్మిస్తున్న వంతెన పనుల గురించి కలెక్టర్ అధికారుల ద్వారా ఆరా తీశారు. సమావేశంలో నీటి పారుదల శాఖ అధికారులు శ్రీనివాసరావు, రహీముద్దీన్, వెంకటేశ్వరావు, జుబేర్‌అహ్మద్, విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి..

ఆరోగ్యవంతమైన సమాజం కోసం విద్యార్థులకు ఈనెల 20న నులిపురుగుల నివారణ మాత్ర ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నులి పురుగులతో ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 1-19 వయస్సుగల చిన్నారులు, విద్యార్థులు లక్షా53వేల మం ది ఉన్నారని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వసతి గృహాలు, గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ మాత్రలు వేయాలని సూచించారు. 20వ తేదీన వేయించుకోని వారికి 27వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలని చెప్పారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వానకాలంలో ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీల్లో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజూ గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టి వర్షపు నీరు గుం తల్లో నిల్వకుండా చూడాలన్నారు. ప్రతిరోజూ మురుగు కా ల్వలు శుభ్రం చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి వాటిని అరికట్టాలన్నారు. ప్రతి రెండు రోజులకొకసారి వాటర్ ట్యాంకులు శుభ్రపర్చి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. డెంగీ, మలేరియా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో కలిసి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి శశికళ, ఉపవైద్యాధికారి సిద్ధప్ప, దవాఖాన సూపరింటెండెంట్ నవీన్‌క్రాంతి, డీఆర్డీవో నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

బాలికోన్నత విద్యను ప్రోత్సహించాలి

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

ప్రతిభ విద్యార్థులను అభినందిస్తున్న చిన్నారెడ్డి, మేఘారెడ్డి, అధికారులు

వనపర్తి టౌన్, జూన్ 19: బాలికల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. బుధవారం గ్రామీణ భాగస్వామ్య సంస్థ (వీఐపీ) ఆధ్వర్యంలో టెన్త్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డితోపాటు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామస్థాయిలో తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను వీఐపీ సంస్థ తరపున రూ.5వేల నగదు బహుమతి, రూ.20 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్లను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థినుల తల్లిదండ్రులకు సన్మానం, పాఠశాల, గ్రామ పంచాయతీలకు మొక్కలు అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదో తరగతిలో మంచి మార్కులు సా ధించిన బాలికలు ఇంటర్‌లో కూడా టా పర్లుగా నిలవాలని, కష్టపడి చదివితే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చన్నారు. వనపర్తిలో అన్నిరకాల విద్యాసంస్థలు ఉన్నాయని, వెటర్నరీకి సంబంధించి విద్యాసంస్థ లేదని, ఆకళాశాలను తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అన్నా హజారే వంటి వారి స్ఫూర్తితో వీఐ పీ సంస్థ ఎన్నో మంచి కార్యక్రమాలు చే పడుతుండడం ప్రశంసనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని అందుకు ప్రభుత్వం సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అన్నిదానాలకెల్ల విద్యాదానం గొప్పదని అదనపు కలెక్టర్ నగేశ్ అన్నారు. అనంతరం వీఐపీ సంస్థ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, సంస్థ ఈడీ నాగేంద్రస్వామి, డీఈవో గోవిందరాజులు, మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ కృష్ణ, నాయకులు కృష్ణ, రాము, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

కేజీబీవీలో సీట్లను పెంచాలి

గట్టు, జూన్ 19: మండల కేంద్రంలోని కేజీబీవీలో బాలికలకు సీట్లు దొరక్క మళ్లీ పొలంబాట పట్టి వ్యవసాయ పనులు చేయడానికి సిద్ధం అవుతున్నారని ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మా ట్లాడారు. మండలంలోని కేజీబీవీలో కేవలం 40 మంది విద్యార్థులకే సదుపాయాలు ఉన్నాయని, ఈసారి అదనంగా మరో 15మంది విద్యార్థినులు సీట్లు దొరక్క పొలం బాట పట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. మండలానికి రెండు కేజీబీవీలను కేటాయించి గట్టు మండల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సంతోష్‌కు ఎంపీపీ వినతి పత్రం అందజేశారు.

విద్యార్థులకు నగదు పారితోషికం అందజేత

అలంపూర్, జూన్ 19 : అలంపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్, న్యూప్లాట్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గతేడాది పదో తరగతి ఫలితాల్లో 8, 9 జీపీఏ సాధించిన విద్యార్థులు శైలేష్‌కుమార్, సందీప్ కుమార్‌కు భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు సాయిప్రకాశ్ ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదును ఎంఈవో అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బషీర్ అహ్మద్, భారతి, నజీమ, ఆదామ్, రాజశేఖర్ గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

తిరుమలలో భజన బృందం

అయిజ, జూన్ 19 : తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహిస్తున్న అఖండ హరినామ సంకీర్తనలో మున్సిపాలిటీలోని తుపత్రాల గ్రామానికి మారుతి భజన మండలి బృందం పాల్గొన్నది. బుధవారం భజన మండలి సభ్యులు భక్తిగీతాలను ఆలపించి టీటీడీ అధికారులతో ప్రశంసలందుకున్నారు. కార్యక్రమంలో వెంకట్రాములు, సూర్య, వెంకన్న గౌడ్, వెంకటన్న, అశోక్‌గౌడ్, పరశురాముడు, రామాంజనేయులు గౌడ్, హన్మంతు, వెంకటేశ్, రాఘవేంద్ర గౌడ్, వీరేంద్ర, విజయ్ గౌడ్, జనార్దన్, వీరేశ్, హరి పాల్గొన్నారు.

వైభవంగా వార్షికోత్సవం

కొత్తకోట, జూన్ 19: మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో దత్తకోటి లింగేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. సంకల్ప సిద్ధి కాలభైరవ పాశుపత హోమాలు, రాయిచూరు కిల్లేర్ బృహన్మఠధీశ్వరులు 108 సావిర దేవర సంస్థాన మఠాధిపతుల ఆధ్వర్యంలో వేద పండితులతో నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో శివలింగానికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కండక్టర్ శేఖరయ్య, మహేశ్వర్, అర్చకులు జగదీశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉర్సు

అయిజ, జూన్ 19 : పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో వెలిసిన మాసుంపీర్ సాహెబ్ ఉత్సవాలు ముగిశాయి. ప్రతి ఏటా బక్రీద్ పర్వదినాన గంధం ఊరేగింపుతో మా సుంపీర్ సాహెబ్ ఉర్సు ప్రారంభమై మూడురోజులపాటు జరుగుతాయి. సోమవారం గంధం, మంగళవారం ఉర్సు, బుధవారం జార్తులతో ఉత్సవాలు ముగిసినట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

గోపాల్‌పేట, జూన్ 19: మండలంలోని జాంప్లా తండాకు చెందిన అంగోతు సుప్మ, ఏదుల మండల కేంద్రానికి చెందిన గడ్డిగోపుల కుర్మయ్య మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి అందించిన రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు రమేశ్, జనార్దన్‌రెడ్డి, వెంకటయ్య, మహేశ్, మల్లయ్య, మునేశ్, కుర్మయ్య తదితరులు ఉన్నారు.

స్కూల్‌కు కుర్చీల వితరణ

కొత్తకోట, జూన్ 19: మండలంలోని అమడబాకుల మోడల్ స్కూల్‌కు వంద కుర్చీలను అయిజ మండలానికి చెందిన మధుగౌడ్ బుధవారం వితరణ చేసినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌చారి తెలిపారు. ఈ సందర్భంగా మధుగౌడ్ మాట్లాడుతూ.. పాఠశాలలో మెరుగైన బోధన, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న పాఠశాలకు మంచి భవిష్యత్ ఉందని, మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మధుగౌడ్ బృందం స్కూల్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఉద్యోగ అవకాశం
★NBFC కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం 15K నుండి 20K వరకు ఇవ్వబడును. సం.ప్ర. 8660148086, 9590125555.
NT-MBNR

EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

'అమ్మ-ఆదర్శ' పనులు పూర్తి చేయాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జూన్ 19(నమస్తే తెలంగాణ): అమ్మ-ఆదర్శ పాఠశాలల పనులను ఈనెల చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అమ్మ-ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై విద్యాశాఖ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పథకం కింద 345 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో కమిటీల ద్వారా పనులు చేయిస్తున్నట్లు డీఈవో గోవిందరాజులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులపై మండలాలవారీగా పూర్తయిన పనులు, ఇంకా జరుగుతున్న పనులపై కలెక్టర్ ఆరాతీశారు. పనులు ఆలస్యం కావడానికి కారణాలపై ఏఈలను ప్రశ్నించారు. ఈఈలు, డీఈలు తరచుగా పనులను పరిశీలించి పెండింగ్ ఉంటే వెంటనే పూర్తిచేయించాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, దీనిపై నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. సమావేశంలో సీపీవో చంద్రశేఖరరాజు, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఉపకార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

కొత్తకోట, జూన్19: వనపర్తి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ్ సురభిని బుధవారం రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో జగన్, శేఖర్, సుబ్బయ్య, రమేశ్, నరేందర్ తదితరులు ఉన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

పీఎం బాల పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి

గద్వాల టౌన్, జూన్ 19: పీఎం బాలపుస్కారాల కోసం పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఇన్‌చార్జి డీవోఈ ఇందిర బుధవారం ప్రకటనలో తెలిపారు. రెండు విభాగాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మొదటిది ఇతరుల సహాయార్థం అసమాన ధైర్య సాహసాలు కనబర్చడం, రెండోది క్రీడా, సామాజిక, సేవ, శాస్త్రసాంకేతిక రంగాలు, పర్యావరణ పరిరక్షణ, కళా సంస్కృతులు ఆవిష్కరణలో ప్రతిభ కనబర్చిన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇందుకు ఈ నెల 31వరకు అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, జూన్ 19: వనపర్తి జిల్లాలోని హాకీ అకాడమీలో ఖాళీగా ఉన్న 8స్థానాలకు రాష్ట్రస్థాయిలో అభ్యర్థులను ఎంపిక చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 24, 25 తేదీల్లో బాలకిష్టయ్య క్రీడా మైదానంలో ఎంపికలు ఉంటాయని, వచ్చేవారు 10పాస్‌ఫొటోలు, జనన ధ్రువీకరణ, కులం సర్టిఫికెట్, ఆధార్, హాకీలో పాల్గొన్న ధ్రువపత్రాలు, 2024 ఆగస్టు 31నాటికి 16ఏండ్లలోగా వయస్సు ఉండాలని తెలిపారు. ఎంపికలో పాల్గొనే వారికి ఎటువంటి భత్యాలు ఉండవని, ఈనెల 24న ఉదయం 8గంటలలోగా బాలకిష్టయ్య మినీస్టేడియంలో హాజరు కావాలన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, జూన్ 19: సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2025 కోసం ఇంటిగ్రేటెడ్ ప్రిలిమ్స్, మెయిన్స్ ఉచిత శిక్షణకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారిణి నుషిత బుధవారం ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికిగానూ హైదరాబాద్‌లోని టీజీఎస్సీ స్టడీ సర్కిల్‌లో 10నెలలపాటు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 2025 బ్యాచ్‌లో ప్రవేశానికి జూలై 21న నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ నెల 17నుంచి జూలై 10వ తేదీ వరకు http://tsstudycircle.co.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ (బీసీ-ఈ, పీడబ్ల్యూడీతో సహా) కే టగిరీల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని, అభ్యర్థులు ఏదేని డిగ్రీ పాసై ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.3లక్షలలోపు ఉండాలని, తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్ష రాసే అభ్యర్థులకు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ హైదరాబాద్ నుంచి ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల నిరుద్యోగ అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 040-23546552, 81 21626423 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

నాణ్యమైన భోజనం అందించాలి

పాన్‌గల్, జూన్ 19: విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎంపీడీవో కోటేశ్వర్, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని మాధవరావుపల్లిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుశాతం, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ప్రతిఒక్కరూ బడీడు పిల్లలను బడుల్లో చేర్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయపాలన పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో రఘురాములు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

ఉండవెల్లి జూన్ 19 : మండలంలోని కంచుపాడు, మారమునగాల గ్రామాల్లోని పాఠశాలలను ఎంఈవో శివప్రసాద్ జీహెచ్ఎం రామకృష్ణతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పూర్తిస్థాయిలో పంపిణీ చేశారా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్‌నాయుడు, సర్దార్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్ చేయాలి

కేటీదొడ్డి, జూన్ 19: పిల్లలను పైతరగతులకు పంపించేందుకు వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను పూర్తి చేయాలని కొండాపురం జెడ్పీహెచ్ఎస్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని కొండాపురం, వెంకటాపురం, పాగుంట ప్రాథమిక పాఠశాలలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ విద్యార్థుల హాజరుశాతం పెరిగేలా చూసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత తగ్గకుండా చూడాలన్నారు. అంగన్‌వాడీ పిల్లలకు సంబంధించి పాఠశాలల వారీగా పూర్తి వివరాలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ యుగంధర్, హెచ్ఎం స్వాతి, ఈశ్వర్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ స్థలాల పరిశీలన

అమరచింత, జూన్ 19: మున్సిపాలిటీలోని ప్రభుత్వ పదిశాతం స్థలాలను మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం మేరకు వార్డుల అధికారులతో కలిసి పరిశీలించినట్లు మున్సిపల్ కమిషనర్ నూరుల్‌నదీబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే మున్సిపాలిటీలో ఉన్న పదిశాతం భూముల్లో హద్దులను ఏర్పాటు చేసి బోర్డులు పెడతామని, ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట మున్సిపల్ అధికారులు కృష్ణయ్య, లక్ష్మయ్య, బాబు, రవి, ప్రభాకర్, మునిస్వామి ఉన్నారు.

నులిపురుగుల నివారణపై శిక్షణ

మల్దకల్, జూన్ 19: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల వైద్యాధికారిణి స్వరూపారాణి ఆధ్వర్యంలో బుధవారం నులి పురుగుల నివారణపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లందరికీ నులిపురుగుల మందులను పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటస్వామి, సూపర్‌వైజర్ శ్రీధర్, మండలంలోని వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెబ్బేరు, జూన్ 19: జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన పెబ్బేరు మండలంలో చోటుచేసుకున్నది. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కేశపాగ బొజ్జన్న (62) ఈనెల 12న పెబ్బేరు నుంచి తమ గ్రామానికి బైక్‌పై వెళ్తూ ప్రమాదానికి గురయ్యాడు. గాయాలపాలైన బొజ్జన్నను హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. కాగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. శవాన్ని వనపర్తి ఏరియా దవాఖానలో పోస్టుమార్టం చేయించి బంధువులకు అప్పగించి, కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు.

రిజర్వేషన్లు అమలు చేయాలి

పాన్‌గల్, జూన్ 19: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవో 33 ప్రకారంగా గిరిజనులకు పదిశాతం ఇచ్చిన రిజర్వేషన్ల హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి బాల్యానాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో ఆయన గిరిజనులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్యలు, గిరిజన కార్పొరేషన్ రుణాలు సారా తయారు చేసే గిరిజనులకు ప్రత్యామ్నాయంగా ఉపాధికి ప్రత్యేక రుణాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు బాలునాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

చిన్నంబావి, జూన్ 19: ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వృద్ధురాలికి గాయాలైన ఘటన మండలంలోని వెలగొండలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. పెబ్బేర్ నుంచి కొల్లాపూర్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెలగొండ బస్టాండ్‌లో ఆగింది. అదే గ్రామానికి చెందిన సాయమ్మ బస్సు ఎక్కేందుకు వస్తుండగా డోర్‌వైపు చూసుకుంటూ డ్రైవర్ బస్సును ముందుకు కదిలించాడు. ముందు భాగంలో ఉన్న సాయమ్మకు బస్సు తగలడంతో గాయాలయ్యాయి. గ్రామస్తులు వెంటనే పెబ్బేర్ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ఎస్సై రమేశ్‌ను వివరణ కోరగా ఫిర్యాదు అందలేదని తెలిపారు.

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

పెబ్బేరు, జూన్ 19: శ్రీరంగాపురం మండలం తాటిపాముల మాజీ సర్పంచు పలుస అనసూయమ్మ (85) మంగళవారం రాత్రి వనపర్తిలోని స్వగృహంలో మృతిచెందారు. బుధవారం ఆమె అంత్యక్రియలు స్వగ్రామంలో నిర్వహించారు. అనసూయమ్మ మృతి పట్ల మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుమారుడు వనపర్తి సాహితీ కళావేదిక అధ్యక్షుడు శంకర్‌గౌడ్‌ను వారు ఫోన్‌లో పరామర్శించారు.

2047 నాటికి రక్తహీనత నుంచి విముక్తి చేద్దాం

- జిల్లా గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాస్

సికిల్‌సెల్ అనీమియాపై అవగాహన కల్పిస్తున్న అధికారి

ఖిల్లాఘణపురం, జూన్ 19: 2047 నాటికి రక్తహీనత నుంచి దేశాన్ని విముక్తి చేద్దామని జిల్లా గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సికిల్‌సెల్ అనీమియాపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సికిల్‌సెల్ వ్యాధితో రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తి తగ్గి, శరీరంలోని రక్తకణాల సంఖ్య తగ్గుతుందని.. ఇది రక్తహీనతకు కారమణమవుతుందన్నారు. తల్లిదండ్రులిద్దరూ రక్తహీనతతో బాధపడుతుంటే బిడ్డ కూడా ఆ వ్యాధిబారిన పడుతుందన్నారు. 2047 వరకు భారత్‌ను సికిల్‌సెల్ ఎనీమియా రహిత దేశంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్ అధికారి సత్యనారాయణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆంగ్ల బోధనపై అంగన్‌వాడీలకు శిక్షణ

ఆత్మకూరు, జూన్ 19: అంగన్‌వాడీ చిన్నారులకు బాల్యదశ నుంచే ఆంగ్ల బోధన చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ టీచర్లకు ఆంగ్ల బోధనపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసింది. బుధవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సూపర్‌వైజర్ శ్రీలత నేతృత్వంలో మొదటిరోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ఏడాది నుంచే అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రారంభించిన నూతన టైంటేబుల్‌పై టీచర్లకు రిసోర్స్‌పర్సన్ల ద్వారా అవగాహన కల్పించారు. మూడురోజులపాటు ఈ శిక్షణ నిర్వహించనున్నట్లు సూపర్‌వైజర్ శ్రీలత తెలిపారు. క్లస్టర్ పరిధిలోని కేంద్రాలను మూడు విభాగాలుగా విభజించి శిక్షణ ఇస్తున్నట్లు ఆమె చెప్పారు. అదేవిధంగా ఈ ఏడాది నుంచే అంగన్‌వాడీ చిన్నారులకు ప్రత్యేక యూనిఫాం కూడా అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆంగ్ల బోధనతో ప్రీస్కూల్ నిర్వహించేలా అంగన్‌వాడీలు మారుతున్నాయన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తున్న రిసోర్స్‌పర్సన్లు

ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఆత్మకూరులో పుస్తకాలను పంపిణీ చేసిన ప్రిన్సిపాల్

ఆత్మకూరు, జూన్ 19: ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు నేతృత్వంలో గ్రూపుల వారీగా పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. అంతకుముందు అధ్యాపకులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ ఫస్టియర్ అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రభుత్వం తరపున కళాశాల విద్యకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులను వివరిస్తూ కళాశాలకు అడ్మిషన్లను తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో భాగ్యవర్ధన్‌రెడ్డి, విశ్వేశ్వర్, కురుమూర్తి, రాఘవేందర్‌రా వు, జమ్మన్న, శ్వేత, వీణ, లలిత, సునీల్‌కుమార్, పావని, రాఘవేందర్, లైబ్రేరియన్ చైతన్యరాణి పాల్గొన్నారు.

ధరూర్ మండల కేంద్రంలో..

ధరూరు, జూన్ 19: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాలను అందజేశారు. మొత్తం 450 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ప్రారంభమైనప్పటి నుంచి అద్భుతమైన ఫలితాలను సాధిస్తూ జిల్లాలోనే ఆదర్శ కళాశాలగా నిలుస్తుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించాలని, ఎంతమందికైనా అడ్మిషన్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

వనపర్తి టౌన్, జూన్ 19: వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకొని సంబురాలు చేసుకున్నారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కేక్‌కట్ చేసి జరుపుకొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ కృష్ణ, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, చందర్, సతీశ్, శ్రీనివాస్, రాములు, యాది, చిన్నరాములు తదితరులు ఉన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, జూన్ 19: గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో బుధవారం రాహుల్ గాంధీ జన్మదినం నిర్వహించారు. రేవల్లి కేజీబీవీలో విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేశారు.